ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఇతర అధికారులు

పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్ వద్ద జెండాకు వందనం చేస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

కలెక్టరేట్/రాంనగర్/ హౌసింగ్ బోర్డు కాలనీ/ హుజూరాబాద్ టౌన్/ జమ్మికుంట (హుజూరాబాద్)/ సైదాపూర్/ ఇల్లందకుంట/ మానకొండూర్/ మానకొండూర్ రూరల్/ గంగాధర/ రామడుగు/ చిగురుమామిడి/ కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్/ గంగాధర/ శంకరపట్నం, సెప్టెంబర్ 17: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా సహకార భవనంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, జిల్లా జైల్‌లో జైలు పర్యవేక్షణాధికారి కె.శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. కరీంనగర్, హుజూరాబాద్ మండల పరిషత్ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమానికి ఆర్డీవోలు మహేశ్, రమేశ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై జెండాను ఎగురవేశారు. హుజూరాబాద్, జమ్మికుంట, కొత్తపల్లి పట్టణాల్లోని పురపాలక సంఘ కార్యాలయాల ఆవరణలో మున్సిపల్ అధ్యక్షులు గందె రాధిక, రాజేశ్వర్‌రావు, రుద్ర రాజు, గంగాధర వ్యవసాయ మార్కెట్‌లో చైర్పర్సన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డి, గంగాధర, చిగురుమామిడి, వెన్నెంపల్లి సింగిల్ విండోల్లో చైర్మన్లు బాలాగౌడ్, జంగా వెంకటరమణారెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, నగరంలోని టీఎన్జీవో భవన్‌లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలందించాలి

- ప్రజా పాలన వేడుకల్లో మేయర్ సునీల్‌రావు

నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, సెప్టెంబర్ 17: రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల నమ్మకం పోకూడదంటే ప్రకటించిన పథకాలన్నీ అర్హులందరికీ అందించాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. మేయర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఎంతో ఆశతో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వానికి అందించిన దరఖాస్తులను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, పాలకవర్గ సభ్యులు గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్, గంట కళ్యాణిశ్రీనివాస్, అర్హ కిరణ్మయి మల్లేశం, ఆకుల నర్మదా నర్సయ్య, కోల మాలతీ సంపత్, కంసాల శ్రీనివాస్, వాల రమణారావు, అడిషనల్ కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, అసిస్టెంట్ కమిషనర్ వేణు మాధవ్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సర్కారు తీరుపై నిరసనల వెల్లువ

- సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకపోవడంపై బీఆర్ఎస్ శ్రేణుల మండిపాటు
- గ్రామాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం

గన్నేరువరం: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సైదాపూర్/ హుజూరాబాద్ రూరల్/ చిగురుమామిడి/ తిమ్మాపూర్‌రూరల్/గన్నేరువరం, సెప్టెంబర్ 17: రాష్ట్ర రాజధానిలో సచివాలయం ఎదుట ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడంపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని నెలకొల్పడంపై మండిపడ్డారు. సైదాపూర్ మండలకేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, నాయకులు రావుల శ్రీధర్‌రెడ్డి, చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, చంద శ్రీనివాస్, కాయిత రాములు, పైడిపల్లి రవీందర్, తొంట ఓదెలు, తొంట రజినీకాంత్, బత్తుల లక్ష్మీనారాయణ, వర్నె మోహన్ రావు, చాడ ఆదిరెడ్డి, పరుకాల నారాయణ, పిల్లి కొమురయ్య, పొడిశెట్టి కొమురయ్య, రమణాచారి, రమేశ్, నరేశ్ పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు డాక్టర్ సంఘం ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అలాగే కందుగుల, సింగాపూర్, తుమ్మనపల్లి, చెల్పూర్‌తో పాటు తదితర గ్రామాల్లోని తెలంగాణ తల్లి విగ్రహాలకు బీఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం నిర్వహించగా, ఆయా కార్యక్రమాల్లో పార్టీ గ్రామాధ్యక్షులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల నాయకులు పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు, పెసరి రాజేశం, సిద్దెంకి రాజమల్లు, గ్రామాధ్యక్షులు బుర్ర తిరుపతి, గీట్ల తిరుపతి రెడ్డి, పేర్యాల తిరుపతిరావు, బరిగేల సదానందం, కయ్యం సారంగం, కయ్యం వీరయ్య తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, సాయిల్ల కొమురయ్య, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, బుడిగే పరశురాములు, కోయాడ మురళి, ఖమ్మం కృష్ణ, కొమ్ము సంపత్, వంగల శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్, సుదగోని సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సప్నా సుధాకర్, ప్రభాకర్, మాజీ డైరెక్టర్లు కొట్టే భూమయ్య, గొల్లపల్లి రవి డైరెక్టర్ బోయిని అంజయ్య, నాయకులు బొయిని బాలయ్య, పాలేపు అజయ్, బోయిని పోశెట్టి, సమ్మెట అనిల్, రామకృష్ణ, కోటేశ్, తిరుపతి పాల్గొన్నారు.

చిగురుమామిడి: చిన్నముల్కనూరులో..

తిమ్మాపూర్ రూరల్: మన్నెంపల్లిలో..

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి: కలెక్టర్

మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 17: ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యత అని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ నెల 17నుంచి అక్టోబర్2 వరకు జరుగనున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని నల్గొండ గ్రామంలో అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. మొక్క నాటి నీళ్లు పోశారు. జీవజాతికి ఎంతో హానికరమైన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని, ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డీఆర్డీవో శ్రీధర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, సిబ్బంది రమేశ్, వేణు, గ్రామ కార్యదర్శి తార పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నం: ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి, సెప్టెంబర్ 17: రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 రూపాయలకే సిలిండర్ ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



చొప్పదండి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మంత్రికి టీఎన్జీవో నాయకుల వినతి

కొత్తపల్లి, సెప్టెంబర్ 17 : నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబును టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్‌కు సంబంధించిన కారుణ్య నియామకాలు త్వరగా చేపట్టాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన, సీఎంవో కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిని ఫోన్‌లో సంప్రదించి, కారుణ్య నియామకాలు వీలైనంత తొందరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని ఎక్సలెంట్ పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి ఫైన్‌తో ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ చదవలేకపోయిన వారు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకు 9848947288, 9652608597 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు

మానకొండూర్ రూరల్, సెప్టెంబర్ 17: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాలకులు వక్రీకరించి, రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్ విమర్శించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గట్టు సతీశ్, శాతరాజు భద్రయ్య, వెంకటేశ్, బండి సంపత్, రాములు, పిట్టల సంపత్, గట్టు కొమురయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామికి నివాళి

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 17: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో పెరియార్ ఇ.వి. రామస్వామి జయంతి సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుల, మూఢ నమ్మకాల నిర్మూలనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్, రత్నం, ఈశ్వర్ రెడ్డి, సతీశ్, సమ్మయ్య, వెంకట్రాజం, చిరంజీవి, కిషన్, ప్రభాకర్, సారయ్య పాల్గొన్నారు.

సూక్ష్మజీవులపై అవగాహన

సూక్ష్మజీవులకు సంబంధించిన విషయాలతో రూపొందించిన చార్ట్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 17: నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టీ మాలతి ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మజీవుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సూక్ష్మజీవులకు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలకు సంబంధించి ప్రదర్శనలు ఇచ్చారు. సూక్ష్మజీవుల వల్ల కలిగే వ్యాధులు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సమత, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ డి. శ్రీహరి, ఆఫీస్ సూపరింటెండెంట్ టి. సురేశ్, కుమార్ పద్మజ, వెంకటేశ్వర్లు, శంకరయ్య, సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి కె. గీతారాణి, అధ్యాపకులు కె. పవిత్ర, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు,

ఎస్సీ రావుల గిరిధర్‌కు పితృవియోగం

రాంనగర్ సెప్టెంబర్ 17 : జిల్లా సహకార శాఖ రిటైర్డ్ రిజిస్ట్రార్ రావుల నిరంజనాచారి (84) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. కరీంనగర్ జిల్లా సహకార శాఖలో ఉన్నతాధికారిగా పనిచేసిన నిరంజనాచారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు శశిధర్ రాష్ట్ర కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ కమిషనర్‌గా హైదరాబాద్‌లో కొనసాగుతుండగా, రెండో కుమారుడు గిరిధర్ వనపర్తి జిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు. నిరంజనాచారి మరణ వార్త తెలిసిన బంధువులు, మిత్రులు, సహచర ఉద్యోగులు, పెన్షనర్లు శశిధర్, గిరిధర్‌ను ఓదార్చారు. అలకాపురి శ్మశాన వాటికలో మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా నాగరాజు

రామడుగు, సెప్టెంబర్17 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్(ఎఫ్ఏసీ)గా దేవరాజు నాగరాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా గంగాధర మోడల్‌స్కూల్ నుంచి నాగరాజు బదిలీపై వచ్చారు. ప్రిన్సిపాల్‌తో పాటు ఇతర ఉపాధ్యాయులు కూడా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన నాగరాజు, పాఠశాల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఉన్నత లక్ష్యాలతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్17: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ విమోచన వేడుకల్లో హుజూరాబాద్‌కు చెందిన పలువురు స్వాతంత్ర్య సమరయోధులను కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు కంకణాల రాజిరెడ్డి, జాలి వెంకట్ రెడ్డి, రొంటాల మల్లారెడ్డి, కడర్ల జనార్దనాచారి కుటుంబాలతో సహా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936

NTW-326316

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331771-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

గంగాధర: విశ్వకర్మ శోభాయాత్రను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

హుజూరాబాద్ టౌన్: విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

శంకరపట్నం: మండల కేంద్రంలో విశ్వకర్మ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సంఘం ప్రతినిధులు

వైభవంగా విశ్వకర్మ జయంతి

రామడుగు, సెప్టెంబర్ 17: మండలంలోని పలుగ్రామాల్లో మంగళవారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను విశ్వబ్రాహ్మణులు ఘనంగా జరుపుకొన్నారు. గోపాల్‌రావుపేట శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలోని విశ్వకర్మ విగ్రహానికి ఆలయ అర్చకుడు దుర్గేటి రవికిరణాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విశ్వకర్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసిన పల్లకీతో స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులతో పాటు మహిళలు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

గంగాధర, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని మధురానగర్‌లో విశ్వకర్మ భగవానుడి జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయం నుంచి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని విశ్వకర్మ భగవానుడికి పూలమాలవేసి శోభాయాత్ర ప్రారంభించారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారికి పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం మండలాధ్యక్షుడు ఎర్రోజు ప్రసాద్, మనుమయ సంఘం మండలాధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం మండలాధ్యక్షుడు పాములపర్తి రవీంద్రాచారి, విశ్వబ్రాహ్మణులు కనపర్తి శ్రీనివాస్, శ్రీకళ శ్రీనివాస్, వెంగళం కృష్ణ, కట్ట నరసింహాచారి, శ్రీరామోజు మధు, చంద్రమౌళి, గాలిపెల్లి గంగాచారి, సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు, పాములపర్తి నర్సయ్య, రామస్వామి, కొత్తపల్లి దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 17: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విరాట్ విశ్వకర్మ భగవానుడి యజ్ఞమహోత్సవం కనులపండువగా జరిగింది. అనంతరం స్వామివారి చిత్రపటంతో అంబేద్కర్ చౌరస్తావరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చిగురుమామిడి, సెప్టెంబర్ 17: విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటాన్ని ఊరేగించారు. సంఘ భవనాల వద్ద విశ్వకర్మ పతాకావిష్కరణ చేసి తీర్థప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, కోశాధికారి గుగ్గిళ్ల వేణుమాధవ్ ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణ ముఖ్యబాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 17: కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామంలోని విశ్వకర్మ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, సెప్టెంబర్ 17: రుక్మాపూర్ గ్రామంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు చెల్లోజు సత్యనారాయణ, మాజీ సర్పంచులు చిలుక లింగయ్య, కర్రె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముదసాని రంగన్న పాల్గొన్నారు.

శంకరపట్నం, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ–విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి అర్చకులు ముత్తోజు వెంకటస్వామి, పోలోజు సుమన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడు, కే సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ–విశ్వకర్మ సంఘం మండలాధ్యక్షుడు టీ సదానందం, ప్రధాన కార్యదర్శి కే ప్రసాద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

- ప్రజా పాలన వేడుకల్లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కరీంనగర్, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమది పారదర్శకతతో కూడిన ప్రజాపాలనని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజాపాలన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అంతకుముందు అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్నామన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మొహంతి, అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్ కుమార్, మేయర్ వై సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

విద్యానగర్, సెప్టెంబర్ 17: నిజాం, రజాకర్ల ఆగడాలు, పాలన నుంచి తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న విముక్తి లభించిందని, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంగళవారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి ప్రధాన రహ